

# భక్తిమార్గము

శ్రీ పరాంకుశం శ్రీనివాసమూర్తి, వావిళ్ల.

మానవజన్మకు సాఫల్యము, సార్థకత్వము భగవద్భక్తి ఆశ్రితజనరక్షణము పరోప కారము సజ్జన సాంగత్యమిత్యాదులు తోడ్పడుతాయి. వేదాంతములు, ఉపనిషత్తులు, గీతాసారాంశము, పురాణ కథలు ఇవన్నీ భక్తిమార్గాలే. వీనిలో ఏ మార్గ మనుస రించినను భగవంతుని సేవకు, కృపకు పాత్రు లగుటేగాక మోక్షమార్గమునకు సన్నిధికి, సమీప సోపానములు. భగవంతుని ఆరాధనలో ఎవరే మార్గ మెన్నుకున్నా దానియందు సార్థక్యము పొందుటే లక్ష్యంగా వుండాలి.

భగవంతుని నామస్మరణం ముక్తి మార్గమునకు మూలము. అనంత తేజోమయుడు విశ్వ నిర్మాణకర్తయైన జగన్నాథుడా విష్ణురూపము నెవరాధిస్తారో వారు ధన్యులు. అందుకుపయుక్తములుగా శ్రీ నారాయణాష్టాక్షరీ మంత్రము శ్రీ శివ పంచాక్షరీ మహామంత్రాలన్ని నిత్య పారాయణ, జపతపములకు సులభముగా నున్నవి.

శ్రీమన్నారాయణుని దివ్య మహా మంత్రము. అనుష్ఠానపరమైన విధానము నామసంకీర్తనా మాహాత్మ్యంచేత భక్తులెందరో స్వామి సన్నిధానాన్ని సులభంగా చేరి జన్మ ధన్యతగావించుకొన్న మహనీయులు మనకు మార్గదర్శకులు. ''యస్య నారాయణ నామ సంకీర్తనమ్ తస్య సర్వ పాప విమోచనమ్''-- ''ఓం నమో నారాయణాయ'' ప్రహ్లాదాది - అజామీళుడు - నారదాది భక్తవరేణ్యు లెందరో పై నామస్మరణచేతనే ముక్తినొంది వాసుదేవుని సన్నిధిని చేరి స్వామిలో ఐక్యమైనారు. భక్తియే భగవంతుని చెంతకు చేరుస్తుంది.

> భగవంతుని నామ స్మరణయే ముక్తికి మార్గం. విశ్వ నిర్మాణ కర్త, జగన్నాథుడు అయిన ఆ శ్రీ మహావిష్ణువును ఎవరు స్మరిస్తారో వారు ధన్యులు. ఆ శ్రీ మహా విష్ణువే శ్రీ వేంకటేశ్వరుడు.

భక్తి మార్గాలెన్ని యున్నను ''సంకీర్తనము-స్మరణము- సంసేవనము'' ఇవన్నీ స్వామిసేవకు సులభమార్గములు.

శ్రీవిష్ణుధ్యానము ఆవాహనాది ప్రక్రియ లెన్నో వున్నాయి. సశంఖచక్రుడు పీతకౌంతేయవాసుడు, శాంత స్వరూపము. నిత్య శ్రీవిరాజిత వక్షు కౌస్తుభహారుడు - నీలమేఘ శ్యాముడైన శ్రీమన్నారాయణుడు స్వామిదర్శనము అకుంఠిత దీక్షాపర తంత్రులకు యోగ ధ్యానన తత్పరులకే అవగతము. కర్మపరిపక్వము కానీ, దురాశా పరులు, నిరపేక్షులు, ధ్యాన చింతన, స్వామి సేవయందనురక్తిలేని నిర్భాగ్యులకు నాస్తికులకు స్వామి దర్శనము దుర్లభము, కష్ట సాధ్యమునైయున్నది.

''ఓం భగవతో బలేన భగవతో వీర్యేణ, భగవతస్తేజసా

భగవతః కర్మణా భగవతానుగృహీతో భగవతానుధ్యాత్

భగవద్ధ్యాత్వా భగవత్కర్మ కరిష్యామి తద్భగవాననుమన్యతామ్''.

అని పై విధంగా ధ్యానిస్తూ స్వామి సేవకు 'బలము, స్థైర్యము, తేజస్సు, అనుగ్రహము - కృప' కు అనుమతిని కోరుతూ స్వామిసేవనాని కుద్యుక్తులు కమ్మని శాస్త్ర ప్రమాణములుగా చెప్పబడి యున్నవి. భగవత్సేవకు అనుగ్రహము అవసరము. అందుకు సత్య స్వరూపుడైన స్వామి సన్నిధానమే పాత్రమైనది. నారాయణుని ధ్యానస్తోత్రము లెన్నో రకాలుగా భక్తులుకు తరుణోపాయమిచ్చుచున్నవి.

''ఓం శ్రీవిష్ణుం శ్రీ మహేయుక్తం
శాన్తం శేషం ఖగాధిపమ్
సుదర్శనాధ్యా యుధాని
సమూర్తాని నమామ్యహమ్''.
శ్రీ వత్సాంఙ్కం చతుర్బాహుం
శఙ్ఖ చక్ర సమన్వితమ్
దక్షిణేనైక హస్తే
స భక్తానామీ భయప్రదమ్.
శుకపిం ఛామ్బరధరం
ప్రణవాత్మక మవ్యయమ్
హేమవర్ణ నిభం శాన్తం ధ్యా
యేద్విష్ణుం సనాతనమ్.''

ఇత్యాది శ్లోకవములతో శ్రీవిష్ణు ధ్యానము చేసిన స్వామి కృపకు, అనుగ్రహమునకు పాత్రుడగును. ఏ ధ్యానమైనను చిత్తశుద్ధి – నిష్కల్మషత అవసరము. స్వామి ధ్యానం తరువాత ''ఇదం విష్ణుర్విచక్రమే త్రేధానిదధే పదమ్, సమూఢమస్య పాగం సురేః'' ఇత్యాది మంత్రోచ్ఛారణలతో ఆ వాహనాది క్రమం పాటించి పూజకుపక్రమించుట చేయాలి.

ఓం విష్ణుమావాహయామి, ఓం పురుష మావాహయామి, ఓం సత్య మావాహయామి, ఓం అచ్యుత మావాహయామి, ఓం అనిరుద్ధ మావాహయామి...... అని స్వామి బింబాలకు జలముతో సంప్రోక్షిస్తూ ఆ వాహనాది క్రియలు పూర్తి గావించి స్వామి రూపాన్ని చిత్తమున నిల్పి పూజా కార్యక్రమాలు యథావిధిగా, భక్తికి మార్గమైన అష్టోత్తర శతనామాలతో పూజించి సేవించినచో స్వామి కృపకు పాత్రులగుట తథ్యము.

మానవునకు మోక్షమార్గములు నాలుగు విధాలుగా వున్నవి. ''సాలోక్యము సామీప్యము సారూప్యము సాయుజ్యము''. చర్యా మార్గాన చేయబడునది. అనగా స్వామి సంసేవనారూపాన్ని, ఆరాధనా క్రమంలో చేయుటనే 'సాలోక్య' మంటారు. క్రియా మార్గాన 'సామీప్యము'. అనగా ఆచరణ మార్గంలో స్వామిసేవలో కృతకృత్యులగుట. యోగ మార్గాన 'సారూప్య' మంటారు. స్వామి సేవా ప్రక్రియలో అత్యున్నత మార్గము. సాధనా ప్రక్రియలో కష్ట సాధ్యమైనది. ఈ మార్గంలో స్వామి సన్నిధికి చాలా దగ్గరగా చేరవచ్చును. యోగులు – మహర్షులు – తపస్వినులుకు సాధ్యమైనది. భక్తి మార్గంలో అందరూ సాధకులే. ఈ యోగమార్గాన్ని ఎంచుకొనుట ముక్తి సోపానము. జ్ఞాన మార్గాన నాల్గవదైన సాయుజ్యము లభిస్తుంది. సాయుజ్యమంటే స్వామి సన్నిధికి చేరటం, స్వామిలో లీనం అగుట అని అర్థం. దీనినే మోక్షమంటారు. ముక్తి చెందుటని కూడా అంటారు. పై నాల్గు మార్గాల ద్వారా 'విష్ణు పదభక్తి' ని కల్గియున్నచో వారు విష్ణుభక్తులే కాక, విష్ణు సాయుజ్యమును చెందుట తథ్యము.

భగవానుడు శిష్టరక్షణకై దుష్టశిక్షణకై పలు రూపాలను ధరించినను ఏకైకరూపము, మానవ ముక్తి సోపానరూపమైన శ్రీకృష్ణ తత్త్వముతో కూడిన స్వామి సాకార రూపము శంఖ–చక్రధారి, వనమాలాలంకృతుడు, భక్తులభుడైన శ్రీ విష్ణుస్వరూపం అవగతమగుట భక్తునికి పరీక్షగా నిలుస్తుంది. ఏదేమైనా 'భక్తిమార్గంలో భగవంతుడు' భక్తున కతి చేరువలో వుండి ఆతనిని సర్వదా కాపాడుతుంటాడు. కావున అట్టి భక్తి తత్త్వము, విష్ణుమార్గమని మానవ శ్రేయస్కరము. జగత్కాళ్యాణమునకు మార్గాన్నిస్తుందని గమనించాలి.


తి.తి. దేవస్థానముల ప్రచురణలు

**బాలభారతి సీరిస్ (తెలుగు)**

| | | |
|---|---|---|
| 1. | సావిత్రి | 3-00 |
| 2. | దాక్షాయిణి | 3-00 |
| 3. | మదాలస | 3-00 |
| 4. | అహల్య | 3-00 |
| 5. | సీతాదేవి | 3-00 |
| 6. | కుంతి | 3-00 |
| 7. | ఆండాళ్ | 3-00 |
| 8. | అనసూయ | 3-00 |
| 9. | దేవయాని | 3-00 |
| 10. | సత్యభామ | 3-00 |
| 11. | ఏకలవ్యుడు | 3-00 |
| 12. | శ్రీరామచంద్రుడు | 3-00 |
| 13. | ప్రహ్లాదుడు | 3-00 |
| 14. | నమ్మాళ్వార్ | 3-00 |
| 15. | యామునాచార్యులు | 3-00 |
| 16. | విష్ణుచిత్తుడు | 3-00 |
| 17. | భక్తనందనార్ | 1-00 |
| 18. | జనకుడు | 1-00 |
| 19. | శ్యామశాస్త్రి | 2-00 |
| 20. | పురందరదాసు | 1-00 |
| 21. | తులసిదాసు | 1-00 |
| 22. | జ్ఞానదేవుడు | 3-00 |
| 23. | నామదేవుడు | 1-00 |
| 24. | బలిచక్రవర్తి | 1-00 |

కావలసిన పుస్తకాల ధరతోపాటు పోస్టేజిని కలిపి డి.డి.గా పంపాలి. చెక్కులు, మనీఆర్డర్లు అంగీకరింపబడవు. మిగతా వివరాలకు క్రిందివారికి వ్రాయండి.

పౌరసంబంధాధికారి
పుస్తక విక్రయ విభాగం
తి.తి. దేవస్థానములు, తిరుపతి.